క్లుప్తంగా

గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ

చిట్యాల: మండలంలోని తాళ్లవెల్లెంల గ్రామంలో నవయుగ చైతన్య గ్రంథాలయానికి ఆదివారం దాతలు వివిధ రకాల పోటీ పరీక్షల పుస్తకాలు అందజేశారు. ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ వడ్డెపల్లి లక్ష్మయ్య సుమారు రూ.30 వేల విలువ గల పోటీ పరీక్షల పుస్తకాలు, ఏర్పుల వినోద్‌కుమార్ సుమారు రూ.10 వేల విలువ గల పోటీ పరీక్షల పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో ఆ గ్రామ గ్రంథాలయ అధ్యక్షుడు పజ్జూరు అజయ్‌కుమార్‌రెడ్డి, గ్రామ యువకులు పాల్గొన్నారు.

షటిల్ పోటీలు ప్రారంభం

నల్లగొండ: పట్టణంలోని నందీశ్వర కాలనీలో ఆదివారం షటిల్ పోటీలను కవి రచయిత అంబటి వెంకన్న ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు కొండూరు సత్యనారాయణ, మోహన్, వెంకటరమణారెడ్డి, అంజయ్య, వెంకట్, సతీష్, సురేష్, సైదులు, దశరథ, కోటయ్య, వెంకన్న పాల్గొన్నారు.

28న రైతు ధర్నా

శాలిగౌరారం: నల్లగొండ పట్టణంలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 28న జరుగనున్న రైతుధర్నాకు మండలంలోని బీఆర్‌ఎస్ నాయకులు, రైతులు హాజరై విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న కోరారు. మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

భారత రాజ్యాంగంపై ఫొటో ఎగ్జిబిషన్

మర్రిగూడ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం మండలంలోని యరగండ్లపల్లి జెడ్పీ హైస్కూల్‌లో భారత రాజ్యాంగంపై అవగాహన కల్పించేందుకు ఆర్ట్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. రాజ్యాంగంలోని హక్కులు, విధులు, ఆదేశిక సూత్రాలు, ఓటు విలువలపై విద్యార్థులు బొమ్మలు గీశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మాలతి, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, జీవన్, శ్రీనివాస్‌రెడ్డి, పెంటవతి, వాసుదేవరావు, మూర్తి, ఉదయశ్రీ, జ్యోతి, నరేష్, దివ్య తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్‌కు సన్మానం

చండూరు : పదవీ కాలం పూర్తి చేసుకున్న చండూరు నాలుగో వార్డు మున్సిపల్ కౌన్సిలర్ అన్నెపర్తి శేఖర్‌ను ఆ వార్డు ప్రజలు ఆదివారం సన్మానించారు. కార్యక్రమంలో ఇరిగి మల్లేష్, నరేందర్, ఇరిగి శంకర్, అన్నెపర్తి మల్లేష్, దుబ్బ వెంకటేష్, అన్నెపర్తి యాదగిరి, బొడ్డు భిక్షం, బుషిపాక నగేష్, వేముల పవన్, సంగెపు సాయి తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

చిట్యాల: మండలంలోని నేరడ గ్రామానికి చెందిన మందుల యాదయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని ఆ గ్రామ నేరడ లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పరామర్శించి రూ.30 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో చిన్నకాపర్తి గ్రామ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పెరిక సైదులు, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, హెచ్చు స్వామి, సురేష్, గందం రవి తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : మండలంలోని నేర్లపల్లి గ్రామానికి చెందిన ఉడుత రాములు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. కాగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు సయ్యద్ గఫార్ ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు.

బహుమతుల పంపిణీ


బహుమతి అందుకుంటున్న న్యాయవాది ఏమిరెడ్డి సుమశ్రీ

రామగిరి(నల్లగొండ): గణతంత్ర దినోత్సవం సందర్భంగా నల్లగొండ జిల్లా కోర్టులో న్యాయవాదులకు క్రీడా పోటీలు నిర్వహించారు. గెలుపొందిన న్యాయవాదులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదివారం బహుమతులు అందజేశారు. వివిధ విభాగాల్లో గెలుపొందిన మహిళా న్యాయవాది ఏమిరెడ్డి సుమశ్రీ బహుమతులు అందుకున్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత


ఆర్థిక సహాయం అందజేస్తున్న స్నేహితులు

మర్రిగూడ : మండలంలోని ఖుదాబాక్షపల్లి గ్రామానికి చెందిన సిరిపంగి లక్ష్మయ్య ఇటీవల మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఆయనతోపాటు ఖుదాబాక్షపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో 2005–06 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న స్నేహితులు ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి లక్ష్మయ్య భార్య సుజాతకు రూ.41,500 ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో రమేష్, రాములు, రాజు, రహీమా, సంతోష, రాణి, యాదయ్య, గిరి, నరేష్ పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు

నల్లగొండ పట్టణంతోపాటు నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లో ఆదివారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయల్లో అధికారులు జెండాలు ఎగురవేశారు

– సాక్షి నెట్‌వర్క్


నల్లగొండ పట్టణంలో భరతమాత వేషధారణలో చిన్నారి శ్రీ అన్విక


నకిరేకల్ : జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం


జెడ్పీ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి


నల్లగొండ : ఉమ్మడి జిల్లా డ్రైవర్స్ అసోసియేషన్ భవనంలో..


నల్లగొండ : స్త్రీలు, పిల్లల గ్రంథాలయంలో..


ఎస్‌ఎల్‌బీసీ పోస్టాఫీస్ వద్ద ..


జెండా ఆవిష్కరిస్తున్న ట్రాన్స్‌పోర్టు అధికారి వాణి


నల్లగొండ : టీఎన్‌జీఓ భవన్‌లో


కేతేపల్లి : తుంగతుర్తి పాఠశాలలో..


సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు


నీలగిరి మున్సిపల్ కార్యాలయంలో ..


నల్లగొండ : వంద అడుగుల జాతీయ జెండాతో ప్రదర్శన నిర్వహిస్తున్న భారత భవిత స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు


మర్రిగూడ : జెండా ఎగురవేస్తున్న నాంపల్లి సీఐ నవీన్‌కుమార్


వేడుకల్లో పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి


తిప్పర్తి ఎంపీడీఓ కార్యాలయంలో..


కనగల్ : తహసీల్దార్ కార్యాలయంలో..


చిట్యాల : జెండా ఎగురవేస్తున్న మున్సిపల్ కమిషనర్ వీరేందర్


నాంపల్లి : పీఏసీఎస్ కార్యాలయంలో..


కేతేపల్లి : జెండా ఎగురవేస్తున్న తహసీల్దారు


కట్టంగూర్ : జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్


శాలిగౌరారం : తహసీల్దార్ కార్యాలయం వద్ద..


నార్కట్‌పల్లి : తహసీల్దార్ కార్యాలయం ఎదుట..


మునుగోడు : తహసీల్దార్ కార్యాలయం వద్ద..


నల్లగొండ : మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో ..


నల్లగొండ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో..


నల్లగొండ : బీఆర్‌ఎస్ కార్యాలయంలో


గట్టుప్పల్ మండల కేంద్రంలో..

ప్రజా ప్రభుత్వాన్ని ప్రతిఒక్కరూ ఆశీర్వదించాలి

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : ప్రజా ప్రభుత్వాన్ని ప్రతిఒక్కరూ ఆశీర్వదించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. మండలంలోని నెల్లిబండ గ్రామంలో ఆదివారం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు ఆయన అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితా శ్రీనివాస్‌గౌడ్, మండల ప్రత్యేక అధికారి కిరణ్‌కుమార్, తహసీల్దార్ జమురుద్దీన్, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఏఓ జానిమియా, చామల శ్రీనివాస్, పూజర్ల శంభయ్య, పంచాయతీ కార్యదర్శి సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: మండలంలోని వట్టిమర్తి గ్రామంలో ఆదివారం సంక్షేమ పథకాల ప్రొసీడింగ్ పత్రాలను లబ్ధిదారులకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అందజేశారు. గ్రామంలో 100 మందికి ఇందిరమ్మ ఇళ్లు, 150 మందికి రేషన్‌కార్డులు, 31 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసాకు 575 మంది లబ్ధిదారులుగా ఎంపికయ్యారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాశాధికారి శ్రావణ్, తహసీల్దార్ కృష్ణనాయక్, ఎంపీడీఓ జయలక్ష్మీ, ఏఓ గిరిబాబు, కార్యదర్శి పరమేష్, ఏఎంసీ చైర్మన్ వినోదమోహన్‌రెడ్డి, సాగర్ల నరేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మీనర్సింహ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : మండలంలోని జువ్విగూడెం గ్రామంలో 830 మంది లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రొసీడింగ్ పత్రాలను ఎమ్మెల్యే వేముల వీరేశం అందించారు. కార్యక్రమంలో ఆర్డీఓ యాణాల అశోక్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి చరిత, ఎంపీడీఓ ఉమేష్, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, డీటీ రామకృష్ణ, ఏఓ గౌతం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండలంలోని భాస్కర్లబాయి గ్రామం


తిప్పర్తి : ప్రొసీడింగ్ పత్రం అందజేస్తున్న జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి


నకిరేకల్ : నెల్లిబండలో లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

లో సంక్షేమ పథకాలకు అర్హులైన వారికి ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదివారం ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. రేషన్ కార్డులకు 39 మంది, రైతు భరోసా 150 మంది, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 22 మంది, ఇందిరమ్మ ఇళ్లకు 75 మందిని లబ్ధిదారులుగా గుర్తించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు నర్సింహ, యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, మండల ప్రత్యేక అధికారి కోటేశ్వర్‌రావు, తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు, వ్యవసాయ అధికారి గిరిప్రసాద్ పాల్గొన్నారు.

మునుగోడు: ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలకు అర్హులైన వారికి ఆదివారం గుండ్లోరిగూడెం గ్రామంలో మంజూరు పత్రాలను డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, డీపీఓ వెంకయ్య, తహసీల్దార్ ఎం.నరేందర్, ఎంపీడీఓ శాంతకుమారి, డిప్యూటీ తహసీల్దార్ నరేష్, ఏఓ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

తిప్పర్తి : తానేదార్‌పల్లిలో సంక్షేమ పథకాల లబ్ధిదారులకు జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్ రెడ్డి ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. తానేదార్‌పల్లి గ్రామంలో 282 మందికి ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా 234 మందికి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 43 మందికి, కొత్త రేషన్ కార్డుల మంజూరు పత్రాలు 125 మందికి అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్, మండల ప్రత్యేక అధికారి ఛాయాదేవి, డీసీసీ డైరెక్టర్ సంపత్‌రెడ్డి, తహసీల్దార్ స్వప్న, ఎంపీడీఓ వెంకటేశ్వరరెడ్డి, ఏఓ సన్నిరాజు, కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు.

శాలిగౌరారం: మండలంలోని తుడిమిడి గ్రామంలో సంక్షేమ పథకాల లబ్ధిదారులకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. ఇందిరమ్మ ఇళ్లు –161, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా–4, రేషన్


మునుగోడు: సంక్షేమ పథకాల మంజూరు పత్రాలు అందజేస్తున్న కుంభం శ్రీనివాస్‌రెడ్డి

కార్డులు కొత్తవి –58, రైతు భరోసా–460 మంది లబ్ధిదారులు ఎంపికై నట్లు అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మాన్యానాయక్, తహసీల్దార్ యాదగిరి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ సుధాకర్, ఏఓ సౌమ్యశృతి, పంచాయతీ కార్యదర్శి భరత్‌కుమార్, ఏఈఓ ప్రదీప్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, డీసీసీ కార్యదర్శి గూని వెంకటయ్య పాల్గొన్నారు.

నాంపల్లి : మండలంలోని నేవిళ్లగూడెం గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు చండూరు ఆర్డీఓ శ్రీదేవి ఆదివారం ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. గ్రామంలో రేషన్ కార్డులు 27, ఇందిరమ్మ ఇళ్లు 84, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 26, రైతు భరోసా 462 మంది లబ్ధిదారులుగా ఎంపికయ్యారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సర్వేయర్ జిల్లా ఏడీ శ్రీనివాస్, తహసీల్దార్ దేవసింగ్, ఎంపీడీఓ మేరీ స్వర్ణకుమారీ, ఏఈఓ అనూష, ఎస్‌ఐ శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

కనగల్ : తేలకంటిగూడెంలో ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు ప్రత్యేక అధికారి జి.వెంకటేశ్వర్లు ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. రైతు భరోసా–403 మంది, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా–20 మంది, కొత్త రేషన్ కార్డులు –116, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి 217 మందికి ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి.పద్మ, ఎంపీడీఓ జయరాం, ఎంపీఓ సుమలత పాల్గొన్నారు.

కేతేపల్లి : ఇప్పలగూడెం గ్రామంలో సంక్షేమ పథకాల లబ్ధిదారులకు ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ గుత్త మంజుల మాధవరెడ్డి, మండల ప్రత్యేక అధికారి జె.హరీష్, తహసీల్దారు ఎస్.మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, ఎంపీఓ నాగలక్ష్మి, ఏఓ బి.పురుషోత్తం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

నకిరేకల్ : రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ నకిరేకల్‌లో అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జ్వాల వెంకటేశ్వర్లు, అంబటి చిరంజీవి, నాయకులు సిలివేరు జానయ్య, రవి, సత్తిరెడ్డి, లింగయ్య, నర్సయ్య, సైదులు, సత్తయ్య, వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

రిటైర్డ్ ఉద్యోగుల సామూహిక జన్మదిన వేడుకలు


వేడుకల్లో పాల్గొన్న రిటైర్డు ఉద్యోగులు

నకిరేకల్ : జనవరి మాసంలో జన్మించిన రిటైర్డు ఉద్యోగుల సామూహిక పుట్టినరోజు వేడుకలను ఆదివారం నకిరేకల్ పట్టణంలోని రిటైర్డు ఉద్యోగుల సంఘం భవనం ఆవరణలో ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వంటల రామలింగం, కందాల పాపిరెడ్డి, బాదిని లింగయ్య, కందుల సోమయ్య, వీరమళ్ల రవీందర్, లక్ష్మారెడ్డి, నర్సింహారెడ్డి, రాములు, భిక్షంరెడ్డి, పర్హాణా బేగం, వెంకట్రాములు, స్వరూప, శాంత, ఎలిజబెత్, రంగయ్య, వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కాలనీల్లో మౌలిక వసతులు కల్పిస్తాం

నల్లగొండ టూటౌన్ : నీలగిరి పట్టణంలోని అన్ని కాలనీలో కనీస మౌలిక సదుపాయాలు, పార్కుల అభివృద్ధి, సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణాలు పూర్తి చేసి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండ పట్టణం 19వ వార్డు అమూల్య కాలనీలో పార్కు సుందరీకరణ, సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్ గోగుల రాములమ్మ, మంత్రి పీఏ మధుసూదన్‌రెడ్డి, గోగుల గణేశ్, కొప్పు శ్రీకాంత్, నరేష్, నర్సిరెడ్డి, వీరారెడ్డి పాల్గొన్నారు.


శిలాఫలకం ఆవిష్కరిస్తున్న నీలగిరి మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి